**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 282 | బుధవారం 14-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## ఉద్యోగుల్ని దోషులుగా నిలబెట్టొద్దు

**ప్రభుత్వ ప్రకటన అలాంటి సంకేతమే ఇచ్చింది**

**బోన్‌సలు, అదనపు భత్యాలు, వేతనాల పెంపు అడగట్లేదు**

**రాష్ట్ర ఉద్యోగులు, పింఛనుదారుల సమన్వయ కమిటీ**

**హైదరాబాద్/పంజాగుట్ట, మే13:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన ప్రకటన.. ఉద్యోగులను ప్రజల ముందు దోషులుగా చూపేలా ఉందని ఉద్యోగ సంఘాల ఐకాస ఆరోపించింది. తాము బోన్‌సలు, అదనపు భత్యాలు, జీతాలు పెంచాలని కోరడం లేదని.. పెరిగిన ధరలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా డీఏలు ప్రకటించాలని కోరింది. 5 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, ఇంకో నెల గడిస్తే ఆరో డీఏ కూడా వస్తుందని గుర్తుచేసింది. నాంపల్లిలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఐకాస ఛైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రజాప్రయోజనాల విషయంలో ప్రభుత్వాలకు అండగా ఉంటూనే.. ఉద్యోగుల హక్కుల విషయంలో పోరాటం చేస్తామన్నారు.

# ఆపరేషన్ సిందూర్..
# పాక్‌కు లక్ష్మణ రేఖ

**'భారత్ మాతాకీ జై'.. శత్రువుల వెన్నులో వణుకు పుట్టించింది**

**వీర సైనికులందరికీ సెల్యూట్ చేస్తున్నా**

**త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టికరిపించాయి**

**అణు బెదిరింపులనూ అపహాస్యం చేశాయి**

**మరోసారి పాక్ దాడికి యత్నిస్తే వినాశనమే!**



**అదంపూర్, మే 13:** భారత్ మాతా కీ జై.. అనే నినాదం శత్రువుల చెవుల్లోనూ మార్మోగిందని, వారి వెన్నులో వణుకు పుట్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు స్పష్టమైన 'లక్ష్మణ రేఖ'ను గీశామన్నారు. "భారతదేశం తన భద్రతా దళాలకు ఎప్పటికీ రుణపడి ఉంటుంది. మన దేశం కోసం వారు చేస్తున్న త్యాగాలు ఎనలేనివి" అని పేర్కొన్నారు. మంగళవారం మోదీ పంజాబ్‌లోని అదంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు. ఇది భారత్‌లోని రెండో అతిపెద్ద ఎయిర్‌బేస్. ఆపరేషన్ సిందూర్, భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పాకిస్థాన్ బలగాలు లక్ష్యంగా చేసుకోవాలని యత్నించిన వాటిలో అదంపూర్ వైమానిక స్థావరం కూడా ఉండడం గమనార్హం. అంతేకాదు.. తాము ఈ స్థావరాన్ని ధ్వంసం చేశామని, ఎస్400 రక్షణ వ్యవస్థను కూడా నాశనం చేశామని పాక్ అబద్ధాలు ప్రచారం చేస్తోంది. ఈ నేపథ్యంలో పాక్ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలోని అదంపూర్ వైమానిక స్థావరానికి ప్రధాని మోదీ వెళ్లి, భద్రతా బలగాలతో మాట్లాడడం విశేషం. 'భారత్ మాతా కీ జై' అంటూ మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన బలగాలు చూపిన శక్తిసామర్థ్యాలను ఎంత ప్రశంసించినా తక్కువే. అణు బెదిరింపులను కూడా అపహాస్యం చేశాయి. భారతదేశ శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రం లోనూ భారత్ మాతా కీ జై నినాదం చేశాం.ఆకాశంనుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ గడ్డపై నుంచి వీర సైనికులందరికీ సెల్యూట్ చేస్తున్నా. మీ పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం ప్రపంచమంతా మార్మోగుతోంది. ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం, విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం. మీరు చరిత్ర సృష్టించారు. నేను మీ ఆశీస్సుల కోసం వచ్చా"అని మోదీ ఉద్వేగంగా చెప్పారు.

**భారత్‌పై కుట్రలు చేస్తే.. విధ్వంసమే**

"మన త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టికరిపించాయి. భారత్‌పై పన్నాగాలు పన్నితే తమ విధ్వంసాన్ని కొనితెచ్చుకోవడమేనని ఉగ్రగురువులు గ్రహించారు. మన సైనిక శక్తి పాక్‌కు నిద్రపట్టనివ్వడం లేదు. ఆపరేషన్ సిందూర్ విషయంలో మానవ వనరుల శక్తి, యంత్రాలు, త్రివిధ దళాల మధ్య సమన్వయం అద్భుతం. మనం ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుంటే.. పాక్ వాటిని కాపాడేందుకు పౌర విమానాలను పణంగా పెట్టింది. అమాయకుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టివేసింది. అలాంటి పరిస్థితుల్లో దాడులు ఎంత కష్టమో నాకు తెలుసు. కానీ, మీరు అత్యంత కచ్చితంగా, పౌర విమానాలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా.. కేవలం ఉగ్ర శిబిరాలపైనే అత్యంత కచ్చితత్వంతో దాడులు చేశారు. మీరు చేసిన అద్భుతాన్ని చూసి నేను గర్వపడుతున్నా. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుంది.కానీ,దాడి జరిగితే శత్రువును తుదముట్టిస్తుంది. మరోసారి దాడికి ప్రయత్నిస్తే వినాశనమే" అని మోదీ హెచ్చరించారు.

## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు...

**ఇప్పటికే 43 లక్షల టన్నుల ధాన్యం సేకరణ: మంత్రి ఉత్తమ్**




**హైదరాబాద్, మే 13:** రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 43 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రస్తుత రబీ సీజన్ (2024-25)లో ధాన్యం కొనుగోలు గణనీయంగా పెరిగిందని వివరించారు. ? ఈ మేరకు మంత్రి మంగళవారం సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 2024-25 రబీ సీజన్‌లో మే 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ చరిత్రాత్మక రికార్డును సృష్టించిందని తెలిపారు. వానాకాలం సీజన్‌లో 153.5లక్షల టన్నులు, ప్రస్తుత యాసంగిలో 127 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయిందని తెలిపారు. ఇది తెలంగాణ చరిత్రలోనే కాకుండా, దేశంలో అరుదైన విజయంగా నిలిచిందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ప్రతి రోజూ అసత్య ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అసత్యాలు చెప్పడం మానుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలిచి, వారి శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాలను చేపడుతోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి, ధాన్యం కొనుగోలు, ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన నేపథ్యంలో.. ఈ విజయం రాష్ట్ర వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరిని ఇస్తుందని ఉత్తమ్ పేర్కొన్నారు.

## కేసీఆర్ నిర్ణయానికి కట్టుబడతా..

**పార్టీలో విభేదాల్లేవు:హరీశ్‌రావు**

**బీఆర్ఎస్ నాయకత్వ బాధ్యతలు.. కేటీఆర్‌కు అప్పగిస్తే స్వాగతిస్తా**

**అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు:హరీశ్‌రావు**



**హైదరాబాద్, మే 13:** బీఆర్ఎస్‌లో ఎలాంటి విభేదాలు లేవని, అంతా సోషల్ మీడియా ద్వారా కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారమని ఆ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పార్టీ నాయకత్వ బాధ్యతలను కేటీఆర్‌కు అప్పగిస్తే.. స్వాగతించి సహకరిస్తానని చెప్పారు. తమ అధినేత కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా.. శిరసావహిస్తానని, తాను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తనని స్పష్టం చేశారు. మంగళవారం తెలంగాణభవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తనపై వస్తున్న తప్పుడు ప్రచారాలను ఇప్పటికే ఖండించానని, సోషల్ మీడియా దుష్ప్రచారాలపై స్వయంగా డీజీపీకి ఫిర్యాదు చేశానని తెలిపారు. తాను పార్టీ మారతాననే చిల్లర ప్రచారాన్ని ఇప్పటికైనా ఆపాలని హెచ్చరించారు. ఇక సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రతిపక్షంపై బురద చల్లబోయి తానే గోతిలో పడ్డారని ఎద్దేవా చేశారు.

## సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

**యువ వికాసం ఎంపికలకు అది వర్తించదు: భట్టి**



**ఇల్లెందు, మే 13:** రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నిరుద్యోగులకు వరంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 నుంచి అమలు చేస్తామని తెలిపారు. ఈ పథకం లబ్ధిదారుల ఎంపికలో సిబిల్ స్కోర్ చూస్తారని కొన్ని సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం జరుగుతోందన్నారు. ఈ ప్రచారాలను నిరుద్యోగులు నమ్మవద్దని సూచించారు. లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్, ట్రాక్ రికార్డు, రికవరీ లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకోరని స్పష్టం చేశారు. గతంలో ఎస్సీ, బీసీ, ఐటీడీఏ తదితర సంస్థల రుణాలు పొందిన వారు ఉన్నారని, రాజీవ్ యువ వికాసంలో కొత్త వారికి అవకాశం లభించాల్సి ఉందని భట్టి వెల్లడించారు.

## ఫ్రీగా ఇస్తానంటే తీసుకోకపోవడం
# మూర్ఖత్వం

**డొనాల్డ్ ట్రంప్**



**వాషింగ్టన్, న్యూఢిల్లీ 13 :**
కోట్ల రూపాయల ఖరీదు చేసే విమానాన్ని ఉచితంగా ఇస్తానంటే వద్దని చెప్పడం మూర్ఖత్వం అవుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఖతార్ పాలకులు డొనాల్డ్ ట్రంప్‌కు విలాసవంతమైన విమానాన్ని బహుమతిగా ప్రకటించారు. ఆ బహుమతిని స్వీకరించేందుకు ట్రంప్ తన సమ్మతి తెలిపారు. దీనిపై ప్రతిపక్ష డెమోక్రాట్‌లు విమర్శలు చేస్తున్నారు. జాతీయ భద్రతకు ప్రమాదకరం కావచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విమానాన్ని గిఫ్ట్ అందుకోనుండటంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి బహుమతిని వద్దని చెప్పడం ముర?త్వమే అవుతుందన్నారు. సోమవారం వైట్‌హౌస్ వద్ద గిఫ్టుకు సంబంధించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు ట్రంప్ సమాధానాలు ఇచ్చారు. ఖరీదైన విమానాన్ని గిఫ్టుగా అందుకోవడం అనేది గొప్ప విషయంగా అభివర్ణించారు. 'వారు ఫ్రీగా జెట్ విమానం ఇస్తుంటే లేదు లేదు. నాకు ఫ్రీగా వద్దు. మీకు 1 బిలియన్ డాలర్లు లేదా 400 మిలియన్ డాలర్లు ఖరీదు కట్టిస్తా అని చెప్పాలా..? అని ప్రశ్నించారు. ఈ ఖరీదైన గిఫ్ట్ ద్వారా ఖతార్ రాయల్ ఫ్యామిలీ ఏమైనా లబ్ధి పొందనుందా..? భద్రతాపరమైన సమస్యలు తలెత్తవా..? అనే ప్రశ్నలకు ట్రంప్ అలాంటివేం జరగవని జవాబిచ్చారు. తాను ఇలాంటి ఆఫర్‌ను ఎప్పటికీ తిరస్కరించనని, ఉచితంగా ఖరీదైన విమానాన్ని ఇస్తున్నప్పుడు వద్దనడానికి తానేమైనా తెలివితక్కువ వాడినా..?' అని ప్రశ్నించారు. 'అధ్యక్ష కాలం ముగిసిన తర్వాత ఈ విమానాన్ని వ్యక్తిగతంగా వాడుకుంటారా..?' అన్న ఒక విలేకరి ప్రశ్నతో ట్రంప్ ఆగ్రహించారు. విమానాన్ని అధ్యక్ష లైబ్రరీకి ప్రదర్శన కోసం విరాళంగా ఇస్తానని చెప్పారు.కాగా డొనాల్డ్ ట్రంప్ ఈ వారంలో మధ్యప్రాచ్యంలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ఖతార్ పాలక కుటుంబం విలాసవంతమైన 747-8 జంబో జెట్ విమానాన్ని బహుమతిగా ప్రకటించింది. ఆ బహుమతిని స్వీకరించేందుకు ట్రంప్ అంగీకారం తెలిపారు. అధికారులు ఆ విమానానికి అధ్యక్ష విమానం 'ఎయిర్‌ఫోర్స్ వన్'కు తగ్గట్టుగా కొన్ని హంగులు సమకూర్చనున్నారు. ట్రంప్ పదవీ విరమణ చేసేవరకు ఆ విమానాన్ని 'ఎయిర్‌ఫోర్స్ వన్' కు కొత్త వెర్షన్‌గా వాడుకునేలా ప్రణాళికలు చేస్తున్నారు. అయితే దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్ ఈ ఖరీదైన బహుమతిని స్వీకరించడంతోపాటు దాన్ని ఎయిర్‌ఫోర్స్ వన్‌గా వినియోగించాలనుకోవడం జాతీయ భద్రతాపరమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని పలువురు డెమోక్రాట్‌లు విమర్శిస్తున్నారు.

## హైదరాబాద్ ఆతిథ్యం అదుర్స్

**అందాల భామలకు చౌమహల్లా ప్యాలెస్‌లో ప్రభుత్వ విందు**

**మిస్‌వరల్డ్ పోటీదారులను మైమరిపించిన తెలంగాణ రుచులు**

**కుటుంబసమేతంగా విచ్చేసిన సీఎం రేవంత్**

**హాజరైన మంత్రులు, సినీ నటుడు నాగార్జున**



**హైదరాబాద్, మే 13:** మిస్ వరల్డ్ -2025 పోటీదారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విందులో ఘుమఘుమలాడే హైదరాబాద్ ప్రత్యేక వంటకాలను ఆరగించిన వివిధ దేశాల సుందరీమణులు, ప్రతినిధులు.. హైదరాబాద్ ఆతిథ్యం అదుర్స్ అన్నారు. హైదరాబాద్ ఆతిథ్యం, తెలంగాణ ప్రజల ఆదరణ తమను మైమరిపించిందని, ఈ పర్యటనను జీవితాంతం గుర్తు పెట్టుకుంటామని పలువురు పేర్కొన్నారు. ఇక, 'తెలంగాణ.. జరూర్ ఆనా' నినాదాన్ని తమ దేశంలో వినిపిస్తామని చెప్పారు. మిస్‌వరల్డ్ పోటీదారులకు, ఆయా దేశాల ప్రతినిధులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. హైదరాబాద్‌లోని చౌమహల్లా ప్యాలెసలో మంగళవారం సాయంత్రం స్వాగత విందు ఏర్పాటు చేసింది. చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్ అనంతరం మిస్‌వరల్డ్ ప్రతినిధులు షాపింగ్ ముగించుకుని సమీపంలోని చౌమహల్లా ప్యాలెసకు చేరుకున్నారు. వారందరికీ ప్యాలెస్ ప్రధాన ద్వారం వద్ద షెహనాయ్ సంగీతంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్యాలెసలో హైదరాబాద్‌తో పాటు చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్ తదితర చారిత్రాత్మక నిర్మాణాలు, కట్టడాలపై మిస్‌వరల్డ్ పోటీదారులకు వీడియో ప్రజంటేషన్ ఏర్పాటు చేశారు. నిజాం హయాంలో వినియోగించిన గద్దె ఇతర రాజ సంహాసనం, నిజాం పాలకులు వినియోగించిన వస్తు సామగ్రిని ప్యాలెసలోని దర్బార్ హాల్‌లో ఉంచగా వాటిని అందాల భామలు పరిశీలించారు. 300 ఏళ్ల క్రితం అప్పటి హైదరాబాద్ అస్ఫజాహి పాలకులు నిర్మించిన నాలుగు ప్యాలె స్‌ల చరిత్ర (చౌమహల్లా) ప్రాశస్త్యాన్ని పర్యాటక శాఖ గైడ్లు వారికి వివరించారు. నిజాం పాలకులు, వారి కుటుంబసభ్యుల ఫొటోలను మిస్ వరల్డ్ పోటీదారులు, ప్రతినిధులు ఆసక్తిగా తిలకించారు. చౌమహల్లా ప్యాలెస్ అద్భుతమని ఈ సందర్భంగా పలువురు పోటీదారులు పేర్కొన్నారు. ఇక, చౌమహల్లా ప్యాలెసలో జరిగిన ఈ విందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా హాజరయ్యారు. అలాగే, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ కూడా విందులో పాల్గొన్నారు. వీరితో పాటు ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున, సినీ నిర్మాతలు అల్లు అరవింద్, సురేశ్ బాబు, మిస్ వరల్డ్ క్రిస్టినా ప్రైజ్కోవా, వివిధ దేశాల రాయబారులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో హిందూ, ముస్లిం సామరస్యత తనకు బాగా నచ్చిందని నమీబియా ప్రతినిధి పేర్కొన్నారు. ఇక, మిస్‌వరల్డ్ పోటీకి ఆతిథ్యం ఇవ్వడం వల్ల హైదరాబాద్ ప్రపంచ పటంలో నిలుస్తుందని నాగార్జున అన్నారు. ప లువురు పోటీదారులతో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లోని చౌమహల్లా ప్యాలెస్ దశాబ్దాల తర్వాత మంగళవారం కళకళలాడింది. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన తర్వాత ప్రాభవం కోల్పోయిన చౌమహల్లా ప్యాలెస్.. మళ్లీ ఇన్నాళ్లకు మిస్ వరల్డ్ పోటీల వల్ల సందడిగా కనిపించింది.

## చెంచులకు సర్కారు
# తీపి కబురు

**రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల ఇందిరమ్మ ఇళ్లు: పొంగులేటి**



**హైదరాబాద్, మే 13:** ఆదిమ గిరిజన తెగల్లో అతి బలహీన వర్గం చెంచులు. సంచార జీవనం సాగిస్తూ తరతరాలుగా సొంతింటికి నోచుకోని చెంచులకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీపి కబురందించనున్నది. రాష్ట్రంలోని పదివేల మంది చెంచులకు తమ ప్రభుత్వం సొంతింటి కల సాకారం చేయనున్నదని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 4 సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల(ఐటీడీఏ) పరిధిలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి 10 వేల చెంచు కుటుంబాలను గుర్తించినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు తీరును మంగళవారం సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు మేరకు గిరిజన ప్రాంతాల్లోని చెంచులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. అడవుల్లో చిన్నచిన్న గుడిసెలు తప్ప చెంచులకు పక్కా ఇల్లు ఎలా ఉంటుందో ఊహకందని విషయమన్నారు. అటవీ ప్రాంతాల్ని వదలి వారు బతక లేరని అందుకే వారు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిం దని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ ఏడాది ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే.. ఐటీడీఏ పరిధిలోని గిరిజన అసెంబ్లీ సెగ్మెంట్లకు అదనంగా 500-700 ఇళ్లు కేటాయించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఓ కొలిక్కి వచ్చిందన్న మంత్రి పొంగులేటి.. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 20 శాతం ఇళ్లు బఫర్ కింద చేపట్టామన్నారు. పట్టణాలు, ప్రత్యేకించి జీహెచ్ఎంసీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.



# ఇక నుంచి యాడ్స్..

## ప్రైమ్ వినియోగదారులకు షాక్ ఇచ్చిన అమెజాన్




ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ఇండియాలోని తమ వినియోగదారులకు షాక్ ఇచ్చింది. జూన్ 17వ తేదీ నుంచి సినిమాలు మరియు టీవీ షోల మధ్యలో ప్రకటనలను ప్రసారం చేయనున్నట్లు అమెజాన్ అధికారికంగా ప్రకటించింది. ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయంతో కంటెంట్‌పై మరింత పెట్టుబడి పెట్టాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. అయితే, ప్రకటనలు చూడటానికి ఇష్టపడని వినియోగదారుల కోసం ఒక ప్రత్యేకమైన యాడ్-ఫ్రీ ప్లాన్‌ను కూడా అమెజాన్ అందుబాటులోకి తీసుకురానుంది. ఈ యాడ్-ఫ్రీ ప్లాన్‌ను ఎంచుకోవడానికి వినియోగదారులు అదనంగా రుసుము చెల్లించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో తెలియనున్నాయి. ప్రస్తుతానికి ఉన్న అమెజాన్ ప్రైమ్ మెంబర్‌షిప్ ధరలో ఎలాంటి మార్పు ఉండదని అమెజాన్ స్పష్టం చేసింది. ప్రకటనలతో కూడిన కంటెంట్‌ను చూడటానికి అభ్యంతరం లేనివారు ప్రస్తుత ప్లాన్‌తోనే కొనసాగవచ్చు. అయితే, ప్రకటనలు లేకుండా చూడాలనుకునేవారు అదనపు రుసుముతో కొత్త ప్లాన్‌కు మారాల్సి ఉంటుంది. ఈ కొత్త ప్లాన్ నెలవారీగా రూ. 129 లేదా ఏడాదికి రూ. 699 ఉండవచ్చని తెలుస్తోంది. భారతదేశంలోని ఓటీటీ మార్కెట్‌లో తీవ్రమైన పోటీ నెలకొన్న నేపథ్యంలో అమెజాన్ తీసుకున్న ఈ నిర్ణయం వినియోగదారులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి. నెట్‌ఫ్లిక్స్ వంటి కొన్ని ప్రధాన వేదికలు ఇప్పటికీ ప్రకటనలు లేని సేవలను అందిస్తున్నాయి. అమెజాన్ యొక్క ఈ చర్య వినియోగదారులను ఇతర వేదికల వైపు ఆకర్షించే అవకాశం కూడా ఉంది. ఏది ఏమైనప్పటికీ, జూన్ 17 నుంచి ప్రైమ్ వీడియోలో ప్రకటనల ప్రారంభం కానున్నాయి.

# కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో ఎంత మంది ఇండియన్ స్టార్స్ సందడి చేయనున్నారు?

ప్రపంచ చలనచిత్ర వేడుకల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొనాలనే కోరిక ప్రతి ఒక్కరికి ఉంటుంది. మే 13 నుండి 24, 2025 వరకు జరిగే 78వ కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో ఎంతో మంది ఇండియన్ స్టార్స్ సందడి చేయనున్నారు.

వారితో పాటు హాలీవుడ్ ప్రముఖులు కూడా హంగామా చేయనున్నారు. అయితే మన ఇండియన్స్ ఎవరెవరు రెడ్ కార్పెట్‌పై సందడి చేయబోతున్నారనే విషయం తెలుసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆలియా భట్ కేన్స్ 2025 కోసం ఎంతగానో ఎదురుచూస్తుంది. ఈ ఫెస్టివల్‌లో ఆమె పాల్గొనడం తొలిసారి కావడంతో, ఆమె దుస్తుల ఎంపిక రెడ్ కార్పెట్ లుక్ ఎలా ఉంటుందనే చర్చలు మొదలయ్యాయి. ఇక అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కూతురు జాన్వీ కపూర్ కూడా తన కేన్స్ అరంగేట్రం కోసం ఎదురు చూస్తోంది. ఫ్యాషన్ ను బాగా ఫాలో అయ్యే జాన్వీ కపూర్.. ఈసారి కేన్స్ లో ఎలా అదగొడుతుందా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తన డ్రెస్సింగ్‌తో ఈ అమ్మడు అంతర్జాతీయంగా పేరు తెచ్చుకోవాలని చూస్తోంది. మరోవైపు ఇషాన్ ఖట్టర్ కూడా ఈ సారి కేన్స్‌లో సందడి చేయనున్నట్టు తెలుస్తుంది. సాంప్రదాయ భారతీయ అంశాలను కలిపి అతను తన తొలి ప్రదర్శన ఇవ్వబోతున్నాడు. ఇక సీనియర్ అయిన నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ రెండు దశాబ్దాలకు పైగా కేన్స్ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తుండడం మనం చూస్తూ ఉన్నాం. ప్రపంచ వేదికపై స్టైల్ ఐకాన్‌గా ఆమె ఖ్యాతిని బలోపేతం చేయబోతోంది. 2024లో కేన్స్‌లో ప్రశంసలు పొందిన నిర్మాత పాయల్ కపాడియా ఈ సంవత్సరం అధికారిక జ్యూరీ సభ్యురాలిగా ఉన్నారు. సిమి గరేవాల్ తన నటనతో బాలీవుడ్‌లో మంచి నటిగా గుర్తింపు తెచ్చుకుంది. 2025లో కేన్స్ ఫెస్టివల్‌లో సందడి చేసేందుకు సిద్ధమైంది. ఆమె నటి, దర్శకురలు ,నిర్మాత. దో బదన్, రాజ్ కపూర్‌తో మేరా నామ్ జోకర్, అరణ్యర్ దిన్ రాత్రి, పదాతిక్ వంటి చిత్రాలలో నటించి మెప్పించింది. తనకెంతో ఇష్టమైన తెల్లని దుస్తులలో మెరిసేందుకు సిద్ధమవుతుంది.


## 'సర్పట్ట పరంబారై'కి సీక్వెల్ రాబోతుంది : ఆర్య

తమిళ దర్శకుడు పా. రంజిత్ కెరీర్‌లో సూపర్ హిట్‌గా నిలిచిన చిత్రాలలో సర్పట్ట పరంబారైకి ఒకటి. ఆర్య కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో దుషారా విజయన్ కథానాయికగా నటించింది. పశుపతి కీలక పాత్రలో నటించాడు. బాక్సింగ్ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం లాక్‌డౌన్ టైంలో నేరుగా ఓటీటీలో విడుదలై సూపర్ హిట్‌ను అందుకుంది. ఈ సినిమా కోసమే ఆర్య తన బాడీని కూడా మార్చుకున్నాడు. అయితే ఈ సినిమా వచ్చిన దాదాపు 4 ఏండ్ల తర్వాత మళ్లీ దీనికి సీక్వెల్ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయాన్ని తాజాగా నటుడు ఆర్య ఒక వేడుకలో వెల్లడించాడు. ఆర్య మాట్లాడుతూ.. సర్పట్ట పరంబారైకి సీక్వెల్ రాబోతుంది. ఈ సినిమా షూటింగ్ ఆగష్టులో స్టార్ట్ కాబోతుంది. ప్రస్తుతం పా.రంజిత్ వెట్టువం సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా షూటింగ్ అయ్యాకా సర్పట్ట పరంబారై సీక్వెల్ స్టార్ట్ అవుతుందంటూ ఆర్య చెప్పుకోచ్చాడు. కథ విషయానికొస్తే.. 1970ల నేపథ్యంలో ఉత్తర చెన్నైలోని రెండు వర్గాలైన ఇడియప్ప పరంబరై మరియు సర్పట్ట పరంబరై మధ్య జరిగిన ఘర్షణల చుట్టూ ఈ చిత్రం తిరుగుతుంది. ఈ ప్రాంతంలోని బాక్సింగ్ సంస్కృతి మరియు దాని సంబంధిత రాజకీయాలను కూడా ఇది ప్రదర్శిస్తుంది. చెన్నైలోని ఓ హార్బర్‌లో హమాలి కూలీగా పనిచేసే సమర అలియాస్ సామ్రాజ్యం(ఆర్య) అనే యువకుడి కథ. చిన్నప్పటి నుంచి బాక్సింగ్ అంటే ప్రాణం. స్కూల్‌కు వెళ్లకుండా బాక్సింగ్ పోటీలు చూసేవాడు.

### కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుకి

## త్రిష పరిచయమా?.. ఏం చెప్పిందంటే..!

కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుకి త్రిష పరిచయమా?.. ఏం చెప్పిందంటే..!సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రిష జోడీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ జోడికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంటుంది. వీరిద్దరు అతడు సినిమాలో నటించగా, అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికి కూడా ఈ సినిమా టీవీలో వేస్తే చాలు చాలా ఇంట్రెస్ట్‌గా ఎంతోమంది చూస్తూ ఉంటారు. ఒక రకంగా టీవీలో బ్లాక్ బస్టర్ సినిమా ఏది అంటే అతడు అనే అంటారు అందరూ. మహేష్ బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన ఈ సినిమా థియేటర్స్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన బుల్లి తెరపై మాత్రం మంచి విజయం సాధించింది. ముఖ్యంగా ఈ చిత్రంలో త్రిష, మహేష్ మధ్య సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బావ ప్రేమకోసం ఎదురుచూసే పల్లెటూరి అమ్మాయిగా త్రిష పాత్రలో ఒదిగిపోయింది. ఇక మహేష్ బాబు కూడా కాస్త యాటిట్యూడ్ ప్రదర్శిస్తూ సీరియస్‌గా చాలా అద్భుతంగా నటించారు. వారిద్దరి పాత్రలకి ప్రేక్షకులు ఇట్టే కనెక్ట్ అయ్యారు. అతడు తర్వాత త్రిష మహేష్ బాబు కలిసి సైనికుడు సినిమా చేశారు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ తర్వాత త్రిష, మహేష్ బాబు కలిసి నటించలేదు. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు గురించి త్రిష ఆసక్తికర కామెంట్స్ చేసింది. మహేష్ బాబు తన ఫేవరెట్ హీరోల్లో ఒకరు అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ .. మహేష్ బాబు సెట్ లో చాలా సరదాగా ఉంటాడని, చాలా హార్డ్ వర్క్ చేస్తాడు అని పేర్కొంది.. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా కూడా అందరిని చాలా గౌరవిస్తాడు. అసలు కారవాన్ లోకి కూడా వెళ్లడు. తన షూటింగ్ అయిపోయినా కూడా .. మానిటర్ దగ్గర కూర్చొని ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉంటారు.. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే మహేష్ బాబు నాకు చాలా కాలం నుంచి తెలుసు. మేము ఇద్దరం కాలేజ్ డేస్‌లో చెన్నైలో ఉన్నాము. మా ఇద్దరికి మ్యూచువల్ ఫ్రెండ్స్ ఉండే వారు. వారి వల్ల మహేష్ తో పరిచయం ఏర్పడింది. ఆ టైం లో మేము యాక్టర్స్ అవుతామని ఊహించలేదు. అప్పుడు హాయ్, బాయ్ ఫ్రెండ్షిప్ మాత్రమే ఉండేది అని త్రిష పేర్కొంది. ఇక ఈ అమ్మడు చాలా రోజుల తర్వాత తెలుగులో చిరంజీవితో విశ్వంభర చేస్తుంది. ఇక మహేష్ బాబు రాజమౌళి సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా ఆఫ్రికన్ అడావుల నేపథ్యంలో ఉంటుందని తెలుస్తోంది. అలాగే ఈ సినిమాకు గరుడ, గోల్డ్ అనే టైటిల్స్ ను పరిశీలిస్తున్నారట.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

బుధవారం 14 మే 2025 పేజీలు 2

యాదాద్రి, మే 13 : రక్తదానం ప్రాణదానంతో సమానం అంటారు. చిన్న రక్తపు బొట్టు ప్రాణాన్ని నిలబెడుతుంది. ఏదైనా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఆస్పత్రిలో చేరగానే అవసరమయ్యేది రక్తమే. దీంతో రోగి కుటుంబ సభ్యులు వెంటనే రక్తం కోసం ఉరుకులు పరుగులు తీయడం తరు చూ చూస్తుంటాం. కొంత కాలంగా జిల్లాలో బ్లడ్‌బ్యాంక్ లేకపోవడంతో ఇక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. అయితే జిల్లాలో బ్లడ్ బ్యాంక్ నిర్మాణానికి దాతలు సిద్ధంగా ఉన్నారని, కేవలం స్థలం కేటాయిస్తే సరిపోతుందని రెడ్‌క్రాస్ సంస్థ విజ్ఞప్తి చేస్తోంది. దీంతో జిల్లాయంత్రాంగం స్థలం కేటాయింపుపై కసరత్తు మొదలు పెట్టింది. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు, ఆపద సమయంలో రక్తం అవసరమవుతోంది.



# రక్తనిధి కోసం తిప్పలు

- ◆ బ్లడ్‌బ్యాంకు ఏర్పాటుకు స్థలం కావాలని రెడ్‌క్రాస్ విజ్ఞప్తి ◆ భవన నిర్మాణానికి భువనగిరిలో 1500 నుంచి 2వేల గజాలు అవసరం
- ◆ రూ.2కోట్లతో బ్లడ్‌బ్యాంకు నిర్మాణానికి, సౌకర్యాలకు దాతల సిద్ధం ◆ రానున్న రోజుల్లో మెడికల్ హబ్‌గా..

# ఈత సరదా తీరేదెలా?

## ప్రైవేట్ ఫామ్‌హౌసలకు వెళ్లాల్సిన పరిస్థితి

**భువనగిరి టౌన,మే 13:** వేసవి సరదాలు,శిక్షణల్లో ఈత ప్రధానమైనది. నేటి మధ్య వయసుకు పైబడిన వారందరూ గతంలో విస్తృతం గా ఉండే వ్యవసాయ బావులలో ఈత నేర్చినవారే. మరికొందరు సమీపంలోని వాగులు, చెరువుల్లో ఈ త కొట్టారు. కానీ రియల్ ఎస్టేట్ తదితర కారణాల తో వ్యవసాయ బావులు కనుమరుగు కాగా, నిర్వహణ లోపంతో చెరవులు, వాగులు ప్రమాదకరంగా మారాయి. దీంతో నేటితరం ఈత సరదాలు తీరాలంటే ఓ ప్రయాసగా మారింది. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలో స్విమ్మింగ్ పూ ల్ నిర్మిస్తామని నాయకులు, అధికారులు దశాబ్దాలుగా ఇస్తున్న హామీలు ఎండమావులను తలపిస్తున్నాయి. దీంతో పిల్లలు ఈత నేర్చుకోవాలన్నా, పెద్ద ల ఈత సరదా తీరాలన్నా ప్రైవేట్ ఫామ్‌హౌసలలోని స్విమ్మింగ్ పూల్స్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి. అయితే ఫీజు చెల్లించలేక, దూరంగా ఉండే ఫామ్‌హౌసలకు వెళ్లలేక పలువురు పిల్లలు, పెద్దలు ఈత సరదాలకు దూరమవుతున్నారు.



**దశాబ్దాల కల**

స్విమ్మింగ్ పూల్ భువనగిరి వాసుల దశాబ్దాల కల.పట్టణ సమస్యల ప్రస్తావన వచ్చిన ప్రతి సందర్భంలో, అన్ని స్థాయిల ఎన్నికల్లో స్విమ్మింగ్ పూల్‌హామీ తప్పనిసరిగా ఉండటం పరిపాటిగా మారిం ది. స్విమ్మింగ్ పూల్ నిర్మాణం పేరిట గతంలో స్థల ఎంపిక, అంచనాలు, డీపీఆర్ కూడా పూర్తి చేశారు. నిర్మాణం పూర్తయ్యాక మునిసిపల్ ఆధ్వర్యంలో నిర్వహించాలని నిర్ణయం కూడా జరిగింది. కానీ ఆ హామీలన్నీ ప్రజలను ఊరించాయి తప్ప కార్యరూ పం దాల్చలేదు. పట్టణ శివారులో కొంత కాలం క్రి తం వరకు ప్రైవేట్ స్విమ్మింగ్ పూల్స్ వేసవిలో నిర్ధేశిత చార్జీలతో ఔత్సాహికుల ఈత సరదాలను తీర్చే వి. కానీ పలు కారణాలతో నిర్వాహకులు కొంతకా లం క్రితం మూసివేశారు. దీంతో ఈత నేర్చుకోవాలనుకున్న చిన్నారులకు ప్రతీ వేసవి నిరాశను మిగిలిస్తోంది. నీటి ప్రమాదాల నుంచి రక్షణ పొందడానికి,శారీరక పటుత్వానికి ఈత ఎంతో దోహదపడుతుంది.కొన్ని ఆరోగ్యపరమైన సమస్యలకు కూడా ఈత పరిష్కారం చూపుతుంది. ఇంతటి ప్రాధ న్యం ఉన్న ఈత కొట్టే అవకాశాలను కల్పించాలని, దీర్ఘకాలిక ఎదురుచూపులు నెరవేరేలా స్విమ్మింగ్ పూల్ నిర్మించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

# రక్తనిధి కోసం తిప్పలు

**బ్లడ్‌బ్యాంకు ఏర్పాటుకు స్థలం కావాలని రెడ్‌క్రాస్ విజ్ఞప్తి**

**భవన నిర్మాణానికి భువనగిరిలో 1500 నుంచి 2వేల గజాలు అవసరం**

**రూ.2కోట్లతో బ్లడ్‌బ్యాంకు నిర్మాణానికి, సౌకర్యాలకు దాతల సిద్ధం**

**రానున్న రోజుల్లో మెడికల్ హబ్‌గా..**



**యాదాద్రి, మే 13 :** రక్తదానం ప్రాణదానంతో సమానం అంటారు. చిన్న రక్తపు బొట్టు ప్రాణాన్ని నిలబెడుతుంది. ఏదైనా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఆస్పత్రిలో చేరగానే అవసరమయ్యేది రక్తమే. దీంతో రోగి కుటుంబ సభ్యులు వెంటనే రక్తం కోసం ఉరుకులు పరుగులు తీయడం తరు చూ చూస్తుంటాం. కొంత కాలంగా జిల్లాలో బ్లడ్‌బ్యాంక్ లేకపోవడంతో ఇక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. అయితే జిల్లాలో బ్లడ్ బ్యాంక్ నిర్మాణానికి దాతలు సిద్ధంగా ఉన్నారని, కేవలం స్థలం కేటాయిస్తే సరిపోతుందని రెడ్‌క్రాస్ సంస్థ విజ్ఞప్తి చేస్తోంది. దీంతో జిల్లాయంత్రాంగం స్థలం కేటాయింపుపై కసరత్తు మొదలు పెట్టింది. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు, ఆపద సమయంలో రక్తం అవసరమవుతోంది. అయితే ఈ రక్తం మనిషి నుంచి తీసిన వెంటనే జబ్బుచేసిన, గాయపడి న రోగికి ఎక్కించే వీలుండదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన రక్త నిధి(బ్లడ్‌బ్యాంకు)లోని ప్రయోగశాలలో పరీక్షించిన రక్తాన్ని మాత్రమే రోగులకు వినియోగించాలి. ఈ నేపథ్యంలో రక్తం ఆపదలో ఉన్న వ్యక్తులను కాపాడేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. హైదరాబాద్ నగరానికి అతి చేరువలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో బ్లడ్‌బ్యాంకు లేకపోవడంతో జిల్లాతోపా టు చుట్టుపక్కల జిల్లాల వారు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా ఇబ్బంది లు పడుతున్నారు. జిల్లా నుంచి జాతీయ రహదారులైన ఎన్‌హెచ్ 163 హైదరాబాద్-వరంగల్, ఎన్‌హెచ్ 65 హైదరాబాద్-విజయవాడ ఉన్నాయి. వీటితోపాటు ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాల కు వెళ్లేందుకు లింకు రోడ్లు కూడా ఉన్నాయి. ఈ రహదారులపై నిత్యం వేలాది మంది ప్రయాణిస్తుంటారు. ఈ రోడ్లనుంచి ప్రయాణించే వాహనదారులు తరుచుగా ప్రమాదాలకు గురవుతుంటారు. జిల్లాకేంద్రంతోపాటు ఎయిమ్స్, ఇతర ఆస్పత్రుల్లో ఆరకొరగా వైద్య వసతులు ఉండటంతో పాటు రక్తం అందుబాటులో లేకపోవడంతో గాయపడిన వారందర్నీ కూడా హైదరాబాద్‌కు తరలిస్తారు. అయితే రానున్న రోజుల్లో జిల్లా కేంద్రంలోని ఆస్పత్రి స్థాయి పెంచి..., సౌకర్యాలు కల్పిచంలేదు. అదేవిధంగా ఎయిమ్స్ కూడా అన్ని రకా ల వైద్యానికి సిద్ధమవుతోంది. మరోవైపు యాదగిరిగుట్టలో ప్రభుత్వ మెడికల్, ఆస్పత్రి నిర్మాణం కానుంది. ఎయిమ్స్‌లో 750 పడకల ఆస్పత్రి,యాదగిరిగుట్ట ఆస్ప త్రిలో 100పడకలతోపాటు ఏరియా ఆస్పత్రులో 200 పడకలు, పీహెచ్‌సీల్లో అత్యవసర సేవలన్నీ కూడా అందుబాటులో రానున్నాయి. ఈ ప్రాంతం రానున్న రోజుల్లో మెడికల్ హబ్‌గా మారనుంది. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో బ్లడ్‌బ్యాంకు అత్యవసరంగా మారింది. జిల్లాకేంద్రంలో బ్లడ్ బ్యాంకు నిర్మించాలని స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్తున్నారు. బ్లడ్ బ్యాంకుకు స్థలం ఇస్తే రెడ్‌క్రాస్ సంస్థ దాతల సహకారంతో నిర్మించే అవకాశం ఉంది.

**దాతల సహకారంతో వసతులు**

భువనగిరి పట్టణంలో బ్లడ్ బ్యాంకు నిర్మిస్తే దాతల సహకారంతో అన్ని వసతులు కల్పించేందుకు రెడ్‌క్రాస్ సంస్థ సిద్ధంగా ఉంది. బ్లడ్‌బ్యాంకు ఏర్పాటు చేస్తే రక్తాన్ని పరీక్షించేందుకు ల్యాబ్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం సిబ్బంది, పరికరాలు, మిషన్లు, నాలుగు వాహనాలు, సాంకేతికపరమైన వసతులన్నీ కూడా రెడ్‌క్రాస్ దాతల సహకారంతో సమకూర్చనుంది. బ్లడ్‌బ్యాంక్ నిర్మాణంతోపాటు పరికరాలు, ఇతర వాటి కోసం దాదాపు రూ.4కోట్ల వరకు ఖర్చవుతాయి. భవనం నిర్మాణం కోసం దాతలు సిద్ధంగా ఉండగా, ఈ మేరకు దాతలు, ప్రభుత్వ సహాయంతో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు రెడ్‌క్రాస్ సంస్థ సిద్ధమవుతోంది. అయితే జిల్లా యంత్రాంగం స్థలం కేటాయించడమే తరువాయి. మరోవైపు జిల్లాకేంద్రంలో అనువైన స్థలాన్ని అధికారులు పరిశీలిస్తున్నట్టు సమాచారం.

**స్థలం కేటాయించండి..రూ.2కోట్లతో బ్లడ్ బ్యాంకు నిర్మిస్తాం..**

యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో సామాజిక అవసరాల్లో భాగంగా బ్లడ్‌బ్యాంకుకోసం స్థలాన్ని కేటాయించాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు. భువనగిరి పట్టణంలో 1500 నుంచి 2వేల గజాల స్థలాన్ని రెడ్‌క్రాసకు ఇవ్వాలని కోరుతున్నారు. రెడ్‌క్రాససంస్థ జిల్లాలో 2016 నుంచి పలు కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా దాత ల సహకారంతో రూ.2కోట్లతో బ్లడ్‌బ్యాంకుతోపాటు తలసేమియా రోగులకు సంబంధించిన వార్డును నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లాయంత్రాంగం దృష్టికి తీసుకెళ్లారు. భువనగిరిలో బ్లడ్ బ్యాంకుతోపాటు తలసేమియా వార్డును నిర్మించిన పక్షంలో ఉమ్మడి వరంగల్, నల్లగొండ, మేడ్చల్, మెదక్ జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. రక్తంకోసం హైదరాబాద్ వెళ్లకుండా ఇక్కడే స్థానికంగా ఉన్న ఆస్పత్రిల్లో చికిత్సలు చేసుకునే వెసులుబాటు కలుగుతుంది. తద్వారా రోగులకు ఆర్థికంగా ఇబ్బందుల్లేకుండా ఉంటుంది. అయితే భువనగిరి పట్టణంలోని జూనియర్ కళాశాల, పాఠశాల ఆవరణలో స్థలాన్ని గుర్తించినట్లు తెలిసింది. దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నా యా? అనే అంశంపై జిల్లాయంత్రాంగం ఆరా తీస్తోంది. బ్లడ్‌బ్యాంకు నిర్మించేందుకు దాత లు ముందుకు రావడంతో స్థలాన్ని త్వరగా కేటాయించాలని రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు కలెక్టర్ ఎం.హనుమంతరావుకు ఇటీవల విజ్ఞప్తి చేశారు. అయితే ఏ ప్రాంతంలో అయితే బాగుంటుందో సాధ్యాసా?ధ్యాలను పరిశీలించాలని అధికారులకు కలెక్టర్ సూచించినట్లు సమాచారం.

**దాతల సహకారంతో నిర్మాణం:దిడ్డి బాలాజీ,**

**జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ వైస్‌చైర్మన్**

జిల్లా కేంద్రంలో రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంకు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. భువనగిరి పట్టణంలో 1500-2000 గజాల స్థలాన్ని కేటాయిస్తే రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో రూ.2కోట్లతో భవనాన్ని నిర్మించనున్నాం. భవనం నిర్మాణం కోసం దాతలను కూడా ముందుకు వస్తున్నారు. ఈ మేరకు జిల్లాలోని ఉన్నతాధికారులకు స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశాం.

## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**




**వర్ధన్నపేట మే 13:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విషయంలో అర్హుల పేర్లు లేకుండా అనరులకు ఇచ్చారని స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులను గల్లలు పట్టి ఎమ్మెల్యేలు నిలదీయాలని రెచ్చగొట్టే ప్రసంగం చేస్తూ వాట్సాప్ లో ప్రచారం చేస్తున్న వ్యక్తిపై దమ్మన్నపేట గ్రామస్తులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులకు పేర్లు లేవని కలెక్టర్కు ఫిర్యాదు ఇచ్చిన దాంట్లో తమకు ప్రమేయం లేకుండా తమ పేర్లు పెట్టారని దమ్మన్న పేట గ్రామానికి చెందిన. మెరుగు రమేష్, లింగరాజు, చొప్పరి ప్రభాకర్, గుబ్బ యాకయ్య ,అప్పిడి సోమిరెడ్డి ,పలువురు తెలిపారు.కలెక్టర్ కు ఫిర్యాదు లో తప్పుడు ప్రచారం దమ్మన్నపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులకు ఇవ్వడం లేదని జిల్లా కలెక్టర్ కు దమ్మన్నపేట మాజీ సర్పంచులు ఫిర్యాదు ఇచ్చారని ఫిర్యాదులో పేర్కొన్న పేర్లు తమ అనుమతి లేకుండా రాసి ఇచ్చారని ఫిర్యాదులో పేర్లు ఉన్న దమ్మన్నపేట గ్రామస్తులు మీడియా ముందు వాపోయారు. వాట్సప్ గ్రూపులలో గ్రామస్తుల ను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడుతున్న వ్యక్తిపై వర్ధన్నపేట పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు దమ్మన్నపేట గ్రామస్తులు ఆరోపించారు.కలెక్టర్ ఫిర్యాదు ఇచ్చిన దాంట్లో తప్పుడు ప్రచారం ఇస్తున్నారని దమ్మున్నపేట గ్రామస్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని, వాట్సాప్ లో ప్రచారం చేసిన వారిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

## ఎమ్మెల్యే కడియంను విమర్శించే ముందు నోరు అదుపులో పెట్టుకో ఖబర్దార్ రాజయ్య

**-గ్రంథాలయ చైర్మన్ రాంబాబు**



**రఘునాథపల్లి, మే 13 :** స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై విమర్శలు చేసే ముందు రాజయ్య నోరు అదుపులో పెట్టుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి లు హెచ్చరించారు.మంగళవారం మండలంలోని కన్నాయపల్లి గ్రామాన్ని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,పార్టీ నాయకులతో కలిసి సందర్శించ డం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నిన్న కన్నయపల్లి గ్రామానికి రాజయ్య వచ్చి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు లను అయోమయానికి గురి చేసే విధంగా మాట్లాడటం సరియైన విధానం కాదన్నారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరి కన్నయపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతుంటే ఓర్వలేని రాజయ్య అవాకులు చివాకులు పేల్చడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో అభివృద్ధి అంటే ఏంటో మహిళలను అడుగుతే ఇందిరమ్మ ఇల్లు ఎంతవరకు వచ్చాయని తెలుస్తుంది,కడియం చేస్తున్న అంతేగాని అభివృద్ధిని ఓర్వలేక మీ నాయకులను వెంటవేసుకొని తిరగడం సిగ్గుచేటన్నారు.గత 15 సంవత్సరాలలో నువ్వు చేసిన అభివృద్ధి ఏందో చూపెట్టాలని, లేదంటే కడియం శ్రీహరిని మాటిమాటికి గణపురం బొడ్రాయి వద్దకు రమ్మని అంటున్నావు కదా, కడియం శ్రీహరితో అవసరం లేదు నీకు దమ్ముంటే ఇదే కన్నాయ పల్లికి బొడ్రాయి దగ్గరికి రా చర్చల పెడదాం అంటూ వారు రాజయ్య కు సవాల్ విసిరారు.నీ లెక్క కమిషన్లు తీసుకుని వ్యక్తులు ఇక్కడ ఎవరూ లేరన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్టేషన్గన్పూర్ నియోజకవర్గానికి 800 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుంటే కళ్ళు ఉండి కబోదిలా మాట్లాడుతున్న రాజయ్య ఇకనైనా నీ నోరు అదుపులో పెట్టుకో, లేకుంటే ఊర్లలో ఎక్కడ కూడా నిన్ను తిరగనివ్వం ఖబర్దార్ అంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్,మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్, జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, నామల బుచ్చ య్య,లోనే శ్రవణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్, ఉపేందర్,మాజీ ఎంపీటీసీ రచ్చ సోమనాథ్,మధుమోహన్,కొలిపాకమల్లేష్,సురేష్,శివ ప్రసాద్,గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.






## రాజీవ్ యువవికాసం పథకానికి సీబిల్ స్కోర్ తో పనిలేదు..




రాజీవ్ యువవికాసం పథకానికి సీబిల్ స్కోర్ తో పనిలేదు.. అనవసరమైన అపోహలు అక్కరలేదు. అది సోషల్ మీడియాలో జరుగుతున్న అవగాహన లేని ప్రచారం.. ఈ..నెల 28వ తేదీ నాటికి మంజూరు ప్రక్రియ పూర్తి., జూన్ 2న మంజూరు ఉత్తర్వులు అందజేత.

# పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం

### కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొవ్వ ,ప్రతినిధి ,మే 13:
పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే యశ్శస్వినిరెడ్డి అన్నారు . మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు . 56 లక్షల 68 వేల 704 విలువైన చెక్కులుఅందజేశారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు బలాన్ని ఇస్తున్నాయి. నా నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన లబ్దిదారునికి ఈ పథకాల లాభాలు చేరేలా నిత్యం కృషి చేస్తానని అన్నారు . ఈ కార్యక్రమంలో అధికారులకు, సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, గ్రామస్తులకు ఎమ్మెల్యే గారు కృతజ్ఞతలు తెలిపారు. లబ్దిదారులు కూడా తమ అభినందనలతో ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు, బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు...

# థాంక్స్యూ వరంగల్ బి ఆర్ ఎస్ టీమ్ .... కేటీఆర్



తొవ్వ ,, మే 13
ఓరుగల్లు సభ సక్సెస్ చేసినా ప్రతి నాయకునికి కార్యకర్తకు ధన్యవాదాలు అని వరంగల్ సభతో కాంగ్రెస్ అంతానికి ఆరంభం మొదలైందని . తెలంగాణను పీడిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలి హామీలు అమలుచేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ప్రజలకు వివరించండి కాంగ్రెస్ అరాచకాలను ఒక్క బీఆర్ఎస్ మాత్రమే ఎదుర్కుంటుంది రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ విస్తృత పోరాటాలుసానికి మారుపేరైన కాంగ్రెస్ నైజాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం వరంగల్ సభ సక్సెస్ మీట్ లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు



# అడవిలో జంతువుల తో జాగ్రత్త ....





తొవ్వ ,కొత్తగూడ , మే 13:
తునికాకు సీజన్ కావడం తో ఆదివాసీ గిరిజన కూలీలు తునికాకు తెంపడానికి అడవి మార్గం పడుతున్నారు , ఇదే సమయంలో వేసవి కాలం పైన సూర్యుడి ప్రతాపానికి అడవిలో వున్నా నీటి వనరులు అంతరిచ్చిపోవడం తో వన్య మృగలు అటవీని వదిలి నీటి ప్రదేశాల్లో తచ్చాడుతున్నాయ్ ఈ సమయంలో తునికాకు రైతులపై అవి దాడి చేసే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఇటీవల కొత్తగూడ మండలం కొడిశలమిట్ట గ్రామానికి చెందిన సూర్య కాంత్ ను అడవి దున్న దాడి చేయడం తో తీవ్ర గాయాలు అయ్యాయి అదేవిధంగా గంగారాం కు చెందిన రైతు వ్యవసాయా బావి వద్ద కు వెళ్లగా అడవి పందుల గుంపు దాడి చేసింది ఇటీవల ఆటో పైకి అడవి పంది రావడం తో ఆటో తిరగాపడి మహిళా కు గాయాలు అయ్యాయి , ఇవన్నీ గమనించి ఫారెస్టు అధికారులు అడవిలో జంతువులకు నీటి వసతులు ఏర్పాటు చేయాలనీ ముఖ్యంగా జంతువులు తిరిగే ప్రదేశాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలనీ ఏజెన్సీ ప్రాంత ప్రజలు కోరుతున్నారు ..

## జయశంకర్ బడి బాట తో ప్రభుత్వ పాఠశాలలకు చేయూత ...

### జయశంకర్ బడి బాట తో ప్రభుత్వ పాఠశాలలకు చేయూత



తొవ్వ ,మంచాల ,మే 14: జయశంకర్ బడి బాట తో ప్రభుత్వ పాఠశాలలకు చేయూత లభిస్తుందని ఈ సంవత్సరం 10 వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో అఖండ విజయం సాధించిందని జిల్లా విద్యాశాఖ అధికారి సూసిందర్ రావు అన్నారు. మంగళవారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో జయశంకర్ బడి బాట కార్యక్రమం భాగంగా విద్యా విషయమై గ్రామసభ జనరల్ బడి నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్య శాఖ అధికారి పాల్గొని మాట్లాడుతూ ఆరుట్ల గ్రామంలో విద్యా ప్రమాణాలు అంతర్జాతీయ లెవెల్స్ లో అభివృద్ధి సాధిస్తుందన్నారు దీనికి రాష్ట్ర విద్య కమిషనర్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో అయన మార్గంలో నిర్వహించడం శుభపరిణామం అని అన్నారు ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఆరుట్ల గ్రామం లో మరింత విద్య ప్రమాణాలు పెంపొందించుకోవాలన్నారు . గ్రామా మాజీ సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి మాజీ ఎంపిటిసిలు చీరాల రమేష్ కావలి శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యా కమిటీ గ్రామ యువత డోర్ స్టిక్ అనే కార్యక్రమం ద్వారా ఉద్యమం లాగా ప్రతి గడప గడపకు తిరిగి ప్రభుత్వ పాఠశాల గురించి వివరించి విద్యార్థులను చేర్పించాలని సూచించారు ప్రజా గళం భూపాల్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు పిల్లలను సర్కారు బడిలో చేర్పించితే ప్రజల పిల్లలను మంచి విద్య లభిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ ,హెచ్ఎం గిరిధర్ సింగిల్ విండో చైర్మన్ వి .హన్మంత్ రెడ్డి కోఆపరేషన్ నెంబర్ సలాం బాయ్, కంబాలపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .

## బాధితులకు అండగా పాలకుర్తి జేజెమ్మ ....

### కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా వుంటా ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొవ్వ ,పాలకుర్తి , మే 13: కాంగ్రెస్ కార్యకర్తలకు వారి కుటుంబాలకు అండగా ఉంటానని పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలిపారు , మంగళవారం తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పైండ్ల కేశమల్లు గారు మృతిచెందగా విషయం తెలుసుకున్న వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు అదేవిధంగా చీకటయపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడకంటి వెంకటయ్య పెద్దవంగర మండలం కొరిపెల్లి గ్రామంలో కాంగ్రెస్ యూత్ నాయకులు రంగు రమేష్ ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతి చెందగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రమేష్ భార్య కి 10.000రూ, ఆర్థిక సహాయంఅందజేశారు . రాయపర్తి మండల పర్యటనలో భాగంగా మండలంలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆర్థిక సహాయలు అందజేశారు ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని అహమి ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఆయా మండల నేతలు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కూలీలకు రోజుకు 600 చెల్లించాలి-

### AIKMS జిల్లా నాయకుడు దోటి బిక్షం

తొవ్వ ,సంస్థాన్ నారాయణపూర్ ,మే 13: సంస్థాన్ నారాయణపురం మండలం లోని వాయిళ్ళ పల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ






కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాలయలు రోజూ కూలి సంవత్సరంలో 200రోజులు పని కల్పించాలని AIKMS జిల్లా నాయకుడు దోటి బిక్షం అన్నారు . మంగళవారం పని స్థలంలో నీడ కోరకు టెంట్లు, మజ్జిగ , మంచి నీళ్ళు,ఓఆరెస్ ప్యాకెట్లు ఎండ దెబ్బకు నిరసించినప్పుడు ప్రాథమిక వైద్యం, మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలని, పనులకు అవసరమైన పనిముట్లను ఇవ్వాలని, రేషన్ షాపుల ద్వారా తక్కువ ధరకే పోషక విలువలు కలిగిన నిత్యావసర సరుకులను కూలీలకు, అందజేయాలనిఅన్నారు . తప్పుడూ కొలతలు లెక్కలతో పాటూ వివిధ రూపాలో జరుగుతున్న తప్పుడు పద్దతులను అరికట్టాలని పనుల సమయంలో ప్రథమం జరిగితే నష్ట పరిహారం చెల్లించాలని పనుల సమయంలో మరణిస్తే 10లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్

## యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి...

### ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రు నాయక్



తొవ్వ బయ్యారం/మహబూబాబాద్, మే. 13::యువత వారి భవిష్యత్తు మరియు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల పై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినందనీయమని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం బయ్యారం మండలం లక్ష్మీ నరసింహపురం గ్రామంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ తో కలిసి ఆవిష్కరించి జిల్లా వ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్,, డిఎస్పి తిరుపతిరావు, తదితరులున్నారు

# గడప గడపకు ఆయిల్ పామ్ సాగు వివరించాలి.....

## నెలనెలా స్థిరమైన ఆదాయం - ఆయిల్ పామ్ తోనే సాధ్యం

**ఆయిల్ పామ్ కర పత్రాన్ని విడుదల చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోపో**




తొవ్వ ,ప్రతినిధి ,మే 14: గడప గడపకు ఆయిల్ పామ్ సాగు వివరించాలని బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేసేలా రైతులకు అవగహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. మంగళవారం ఆయిల్ పామ్ కర పత్రాన్ని విడుదల చేసిన వారు మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు %-% ప్రత్యామ్నాయ పంటల సాగు చేసేలా రైతులకు శిక్షణ ఇవ్వాలని గడప గడపకు ఆయిల్ పామ్ సాగు అనే నినాదం తో ఉద్యానవన శాఖ ప్రోతహించాలని పెరిగిన పామాయిల్ గెలల ధరలు ఒక టన్ను పామాయిల్ గెలల ధర రూ. 21,000/ ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు క ఎకరానికి లక్షకు పైగా ఆదాయం నెలనెలా స్థిరమైన ఆదాయం - ఆయిల్ పామ్ తోనే సాధ్యం మన్నారు ఆయిల్ పామ్ విస్తరణ పెంచాలని . ఈ సందర్భంగా జిల్లా లో 8,000 ఎకరాలలో సాగు జరుగుతుందన్నారు ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి.,ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, జినుగు మరియన్న, జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి, కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ డా. మాలతి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ %ఌ% పి. మురళి, శ్రీనివాస్, జిల్లా తెలంగాణ విత్తన అభివృద్ధి ఉద్యాన అధికారి ఎ. జె. శాంతి ప్రియదర్శిని, వ్యవసాయ అధికారి జావేద్ తదితరులు పాల్గొన్నారు,

# సూర్యాపేట డిఎస్పీ పార్థసారదిఇంట్లో .ACB సోదాలు..

**భారీగా బుల్లెట్స్ లభ్యం..!!**



తొవ్వ ,డెస్క్ , మే 13:



లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి ఇంట్లో ఏసిబి అధికారులు సోదాలు చేశారు. హైదరాబాద్ శివారులోని హయత్ నగర్ లోని ఆయన నివాసంతో పాటు మరికొన్నిచోట్ల దాడులు నిర్వహించారు. ఇంట్లో అక్రమంగా ఉన్న 25 లైవ్ బుల్లెట్స్, 65 యూస్డ్ బుల్లెటు లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బుల్లెట్స్ అక్రమ నిల్వపై హయత్ నగర్ పోలీసులకు ఏసీబీ అధికారులు సమాచారం ఇచ్చారు. దీంతో డిఎస్పీ పార్థసారధిపై హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లోనూ కేసు నమోదైంది. పార్థసారథి ఇంట్లో భారీగా ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను గుర్తించారు. నిన్నటి రోజుసోమవారం సూర్యాపేట డీఎస్పీ కార్యాలయంలో రెండున్నర గంటల పాటు ఆయనను విచారణ చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట టౌన్, సూర్యాపేట సబ్ డివిజన్ పోలీస్ అధికారి ఫిర్యాదుదారుడి నుండి రూ.25 లక్షలు డిమాండ్ చేసి రూ.16 లక్షలకు డీల్ కుదుర్చుకున్నట్లు ఏసీబీ అధికారులు నిర్ధారించారు. ఫిర్యాదుదారుడు ఇచ్చిన పిటిషన్ మేరకు విచారణ చేసి సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి, పట్టణ సీఐ రాఘవులుపై కేసు నమోదు చేసి కస్టడీలోకి తీసుకున్నారు...

# కష్టపడి పని చేసే వారికి పార్టీ పదవులు.

**గ్రామస్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు నూతన కమిటీలు..**

**సంస్థాగతంగా పార్టీని ప్రతిష్టపరచాలి**



తొవ్వ, కేసముద్రం ,మే 13:కష్టపడి పని చేస్తున్న వారికి పార్టీ పదవులు వస్తాయని మాజీ ఎమ్మెల్సీ అబ్జర్వర్ పోట్ల నాగేశ్వర్ రావు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్జర్వర్ కూచన రవళి అన్నారు. మంగళ వారం కేసముద్రం మండల కేంద్రంలో లక్ష్మిసాయి గార్డెన్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణం కోసం సన్నాహక విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అబ్జర్వ్ పోట్ల నాగేశ్వరరావు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్జర్వల్ కూచన రవళి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అర్హులైన నాయకులకు కచ్చితంగా పార్టీలో పదవులు వస్తాయని నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుందని క్షేత్రస్థాయిలో పనిచేసే కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి గారుపిసిసి మెంబర్ దస్రు నాయక్, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,మాజీ జడ్పీటీసీ కదిరే సురేందర్,పోలేపాక నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ ఎండీ ఆయూబ్ ఖాన్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోలేపెల్లి మహేందర్,కార్యకర్తలు, మండల నాయకులు, జిల్లా నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు

# నేడు ఓరుగల్లు కు అందాల భామలు ...



**రామప్ప, వేయి స్తంభాల గుడి , ఖిలా వరంగల్ కోట,**

**సందర్శన ఏర్పాట్లు**

**ఓరుగల్లు కీర్తి విశ్వవ్యాప్తం చేసే దిశగా తరాల తళుకులు**

తొవ్వ ,డెస్క్ .మే 21:
నేడు వరంగల్ జిల్లాలో అందాల భామలు ..సందర్శించనున్నారు. ఈ నేపథ్యం లో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీ ణ్య, సత్య శారద, సీపీ సన్ ప్రీత్ సింగ్ అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేశారు హరిత కాకతీయ హొటల్లో బస చేసి అక్కడి నుంచి వేయి స్తంభాల దేవాల యం, ఖిలా వరంగల్ కోటలను సందర్శించనున్నారు. మూడు ప్రధాన ప్రదేశాల్లో సందర్శకులకు ఎలాంటిఇబ్బంది తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ వచ్చిన దరిమిలా . పర్యటన షెడ్యూల్ను విడదల చేశారు .నేటి సాయంత్రం 4:35 నిమిషాలకు హరిత కాకతీయ హొటల్ చేరుకుంటారు. సాయంత్రం 5:45 నిమిషాలకు వేయి స్తంభాల దేవాలయానికి ప్రయాణర6:25నిమిషాలకు వరంగల్ ఫోర్ట్ కు.రాత్రి 7:35నిమిషాలకు హొటల్కు చేరుకుంటారు. రాత్రి 9గంటలకు హైదరాబాద్ కు ప్రయాణంఅవుతారని తెలిపారు . సుందరీమణుల పర్యటనకు హైటెక్ ఏసీ బస్సులో “తెలంగాణ జరూర్ ఆనా” అనే థీమ్ తో హైదరాబాద్ నుంచి రామప్ప చేరుకోనున్నారు.

